# ముత్యం

- జ్యోతిష్యరత్న డా॥వేణుగోపాల్ రావు వీరమనేని

నవరత్నాలలో ప్రధానమైన రత్నం ముత్యం కూడా మహత్తరమైనది. ముత్యంలు తొమ్మిది రకములుగా శాస్త్రం చెప్పుచున్నది. అవి,

1. మేఖముల నందు ఉద్భవించినవి:- ఇవి కోడిగ్రుడ్డంత ఆకారంలో ఉండి భూమి మీద పడుచున్నప్పుడు దేవతలు నేర్పుగా తీసుకొందరు అని చెప్పుదురు.
2. పాముల శిరస్సులపై జనించునవి:- ఇవి ఎరుపు రంగులో ఉండును, ఇవి విషదోషములను హరించును.
3. వెదురు బొంగులో వున్న ముత్యము తెల్లగవుండును:- దీని ధారణవలన స్త్రీ వశీకరణము, జన వశీకరణము కలుగును.
4. సముద్ర చేపల శిరస్సునందు జనియించనవి:- వీటిని ధరించినట్లయితే అగ్ని భయం తొలగును.
5. ఏనుగు కుంభ స్థలమునందు జనియించునవి, తీవి ధరినిచినను రాజ్యాధికారము, రాజ్యవశీకరణము కలుగును.
6. చెరుకు గడలలోనూ పుట్టునవి:- ఇవి ఉపయోగించినట్లయితే రాజవశీకరణము. స్త్రీ వశీకరణము జరుగును.
7. శంఖములందు పుట్టునవి:- ఇవి పావురుపు గ్రుడ్డు మాదరిగ వుండును. ఇవి బాగా ప్రకాశించును. మంత్రసిద్ధికై ప్రయత్నిస్తారు.
8. అడవి పంది కోరలయందు ఉద్భవించునని:- ఇవి రేగుపండు ప్రమాణంలో వుండును. కుంకుమపువ్వు రంగులో వుండును. పూర్వము రాజులు కిరీటంలో ధరించేవారట.
9. ముత్యపు చిప్పలో పుట్టునని:- ఇవి ఒక రకమైన సముద్రపు గుల్ల (ఒక రకమైన ప్రాణి)లో తయారవుతాయి.

పై రకాలన్నీ ప్రస్తుతం లభ్యము అవుతున్నావో లేవో తెలియదుగాని, శాస్త్రంలో వివరించిన వివరణను ఇక్కడ విపులీ కరించడమైనది.

ముత్యంలు వాతావరణపరిస్థితులను బట్టి, ప్రాంతములను బట్టి వివిధ వర్ణములలో లభించును. పసుపు రంగు మెరుపు కలిగిన మంచి సంపద నిచ్చును. గులాభి రంగు కలిగినది జ్ఞానమునిచ్చును. తెల్లని ముత్యము ఖ్యాతినిచ్చును. నీలిచాయ కలిగిన ముత్యములు అదృష్టం నిచ్చును.

దోషములున్న ముత్యంలు ధరించినట్లయితే కష్టములు కలుగును, దోషములు, మచ్చలు, సన్నని రంధ్రం, చదరంగా ఉండటం, ముత్యంలో ఏదో ఒక భాగం నొక్కుబడి ఉండటంలానిటివ మంచివి గాదు. చెడు ముత్యములలో ముఖ్యమైనవి అణి, పాణి, సుతారము, పార్శ్వకృశము. త్రివృత్తము, దుమ్రకము, మత్స్యాక్షి, శుక్తికాస్వరశ&, చిప్ప చరము, వీటిలోని దోషంలు గలవాటిని ధరించినట్లయితే ఫలితాలు దారుణముగా వుంటాయి.

మంచి ముత్యాలను పరీక్షించే విధానము:- మంచి ముత్యంను నీటిలో వేసినట్లయితే ప్రకాశం కన్పించదు, చాలా సమయం నాన పెట్టి బయటికి తీసినట్లయితే మళ్లీ ప్రకాశించవలెను.

గోపు మూత్రంలో కొద్దిసేపు నాన పెట్టి అందులో కొంచెం ఉప్పుగూడ వేయవలెను. దీనిని తీసి వరి ఊకతో తేమిన ఎడల మెరవాలే కానీ, పొరలు పొరలుగా ఊడిపోకూడదు.

అత్యుత్తమైన ముత్యంలు, ముత్యం చిప్పలలో జనియించునని మాత్రమే కాని రసాయనికముగా తాయరుచేయినవి అదికంగా లభిస్తున్నవి.

ముత్యం చంద్రునికి అతి ప్రీతపంతమైనది. చంద్రుడు మనోకారకుడు, ముత్యం ధరించినచో మనశ్శాంతిని, సంభోగశక్తిని పెంచుతుంది. ఆరోగ్యం కాపుడుతుంది.

ముత్యంను ఆయిర్వేదంలో కూడా వాడుదురు. దీనిని భస్మం చేసి సేవించినచో అచీర్తి, మేహం తొలగును. బహిష్టుదోషం తొలగను, క్షయరోగం నివారణయగును.

ముత్యం చంద్రునికి ప్రీతికరమైనది, చంద్రునికి శత్రుగ్రహాలు లేవు. అంటే ఎవ్వరైనను ఉపోయగించవచ్చునని కొందరందరురు గాని ఎవ్వరెవ్వరు ప్రత్యేకంగా ధరించవచ్చో చూద్దాము. చంద్ర

మహాదశ జరుగుతున్నవారు తప్పనిసరిగా ధరించవలెను. వారికి మంచి కలుగుతుంది.

రోహిణి, హస్త శ్రవణనక్షత్రంలో జన్మించినవారుగాని, వారి నామాది అక్షరం ప్రకారం వారు పై నక్షత్ర జాతకులైనట్లయితే వాడవచ్చు, వృషభ, కర్కాటక రాశి జాతకులు గూడా ఉపోయగించవచ్చు. ఈ రాశి లోనికి వచ్చు పుష్యమి మరియు అశ్లేష అయితే 1,2,7 మరియు 9 తేదీలలో జన్మించినవారయితే ముత్యమును ధరించవచ్చు.

రోహిణిలో జన్మించి 5,6,8 తేదీలైతే ముత్యనకు బదులు వజ్రం వాడవచ్చు. హస్త నక్షత్రకులు 1,4,5,6,7,8 తేదీలలో జన్మించినట్లచయితే ముత్యమునకు బదులు పచ్చ ధరించవచ్చు. శ్రవణనక్షత్రజాతకులు 1,2,4,9 తేదీలు అయితే ముత్యం, 3,5,6,7,8 తేదీలలో పుట్టినట్లయితే నీలం వాడవచ్చు. సంఖ్యా శాస్త్రం ప్రకారం 2,11,20,29 తేదీలలో జన్మించినవారు సోమవారం పుట్టినవారు ధరించవచ్చు.

ముత్యంను మన చేతిలోని చంద్రస్థానంపైన గల బుద వేలునకు ఉంగరంను ధరించవచ్చు. ఉంగరమును చిటికెన వేలుకును ఉంగరపు వేలుకును ధరించవలెను. అన్నింటికన్న చిటికెన వ్రేలు శుభ ప్రధం.

ముత్యంను సోమవారం కొని, సోమవారంననే వెండితో చేయించిన ఉంగరంలో 3 క్యారెట్ల ముత్యమును ఉంగరంపై చతురప్రాకారంలో చేసిన గుంటలో ముత్యంను సాదిగి ధరించవలెను.

ధరించు విధానం: సోమవారం రోజున వేకువ జామున నిద్రలేచి, వట్టి వేళ్ళు, దిరిశపు గంధం, రక్తచందనం కలిపిన నీటితో స్నానం చేసి తెలుపు వస్త్రం ధరించి పూజకు ఉపకరించవలెను.

సమయం: సోమవారం చంద్రహోర 6 గం - 7 గం. ఉదయం వీలుపడనట్లయితే రాత్రి 8 గం - 9 గంల మధ్య సమయంలో ధరించవలెను.

పూజ సామాగ్రి: 1. ఒక ప్లేటు(వెండిదైతే శ్రేష్టం) 2. కలశం (వెండిదైతే మంచిది). 3. బియ్యం(రాళ్ళు, మట్టిపెల్లలు, మెరికలు లేని స్వచ్ఛమైనవి) 4. పెరుగు (ఆవు పెరుగు అయితే మంచిది, తెల్ల ఆవు పెరుగు అయితే శ్రేష్టం) 5. మంచి మల్లెపూవులు 6. శివపార్వతి పటం (పటంలోని శివుని తలలో నెల వంక ఉండడం మంచిది).

విధానము: పెరుగు వెండి కలశంలో పోసి అందులో వుంగరం వుంచవలెను. కలశంను గంధం, కుంకుమ, పసుపులతో అలంకరింపవలెను. ఒక ప్లేటులో బియ్యం పరిచి దానిపై శివపార్వతి ఫోటోను ఉంచవలెను.

చేతిలోకి మల్లెపూవులను తీసుకొని పార్వతి దేవిని పూజింపవలెను.

పార్వతి మంత్రం:- అంభ శాంభవి చంద్రమౌళి ఉభలామ్ అపర్ణ ఉమపార్వతి, కాళి, హైమావితి, శివ త్రినయని, కాత్యాయని భైరవి.

తదుపరి బియ్యంను చేతిలోనికి తీసుకుని (పసుపుగాని, కుంకుమగాని కలుపవద్దు), చంద్రునికి సంబంధించిన మంత్రంను 108 సార్లు జపించాలి.

చంద్ర మంత్రం:- పద్మ ధ్వజాయ విద్మహే
హేమ రూపాయ ధీమహీ
తన్నో సోమ ప్రచోదయాత్

జపం తరువాత పాలు, మిశ్రి కలిపి ప్రసాదంగా అందరికి పంచి ఉంగరంను ధరించి, పాలు మిశ్రిని దానం చేయాలి.